ఆరోజు ఆఫీసుకి సని ఎక్కువగావుండింది. అందువలన సరళ ఇంటికి వచ్చేసరికి కిటకిట పడింది. ప్రొద్దున తనివెళ్ళిన తోవనం. ఇంట్రవెల్‌లో కాఫీనీళ్ళుపట్టి కడుపులో మరేమీ పడలేదు. కడుపు నకనకలాడుతూ వుండటం వలన 'అమ్మా! అమ్మా! ఆకలిగా వుంది. అన్నం పెడ్తావా?' అని తల్లిని పిల్చింది, మొహం కడుక్కొచ్చినసరళ.

సరళకి ఒంట్లో నీరసంగా వున్నా మనసులో ఆనందం పొంగి పారలుతూంది. ఆరోజు పురదయం ఆఫీసుకి వచ్చి రమేష్ మాట్లాడి వెళ్ళినాడు. 'ఆలస్యమేమో! ఇవాళే తేల్చేస్తాను' అన్నాడు.

'ఆలస్య మౌతోందనుకుంటా!' అని సిగ్గు పడింది సరళ.

'నీకు తొందర లేకపోవచ్చు. కాని నేను ఆగలేక పోతున్నాను' అన్నాడు.

'పో. పొండి. మీ మాటలన్నీ ఇట్లాగే వుంటాయి. సిగ్గులేదు' అని సిగ్గులో ముడుచుకు పోయింది సరళ.

రమేష్ తన ప్రవర్తన్యం గురించివాడోసువెప్పి సరళచేత అప్రుపనిపించాడు.

రమేష్ తన తండ్రికి చెప్పాడట. 'నిష్కళంక నీజీవితాన్ని నిష్కళంకరాలు మలుచుకునేహక్కు నీకుంది. కాదనటాన్ని నేనెవర్ని? కావాలంటే పెళ్ళిరోజున ఒక పుత్రరత్నాన్ని కానీవడెయ్యి. వచ్చి ఆశీర్వదించి వెళ్తాను?' అన్నారట ఆయన

పెద్ద కథ

'ఇక అడ్డు ఏముంది? నేను ఈరోజే మీనాన్నతో మాట్లాడి అన్నీ 'సెటిల్' చేస్తాను. నీకు కావాలంటే నీ సంపాదన మొత్తం మీనాన్నకే ఇచ్చేస్తా. నీసంపాదన నాకు డబ్బుకీ కూడా అవసరంలేదు. ఇంక అడ్డు ఏముంది?' అన్నాడు రమేష్.

అవును ఇక అడ్డు ఏముంటుంది?అనుకుని సరళమనసు ఆనందతరంగితమయింది.

ఇన్నాళ్ళుగా సరళ కంటున్నకలలన్ని రూపధారిణులయి ముందుకువచ్చాయి. గుండెలోతుల్లోనే కొట్టుమిట్టాడి ఆగిపోయిన మనసులోని కోరికలు తొలిసారి తొంగిచూసాయి. స్వాన్ని (నక్కిపెట్టి, నమ్మకంతో ఆశతో ఎదురుచూసిన భవిష్యత్తు ఎదుటికి వచ్చింది. ఆందోళనా భారితమయిన, వ్యధా భరితమయిన గతం సమాధి చేయబడింది. నిర్లక్ష్య చేసిన పూలబాట పలించి, కోరినవరాలు తీర్చటానికి సంసిద్ధమయిన భగవంతుడు రమేష్ రూపంలో తటస్థపడినాడు.

రమేష్ ఎంత మంచివాడు!

తనంటే ఎంత అభిమానం, అభిమానం!

తనెంత అర్థంచేసుకోగలడు! ఎలాగురాగే తనకి భర్త, పిల్లలు—రావాలి అన్నాళ్ళగా మనసులోనే దాచుకున్న మనోరథం. వెంటనే అణగార్తూవుందేమో కోరికలు! అసలేమిటి రోజు ఎంత శుభకరం!

రోజంతా ఎంతో ప్రత్యేకంగా పని చేసింది సరళ.

ఇంటికి రమేష్, వస్తాడు కలిసివుంటూడు. ఇంతా 'ఆంధ్రప్రదేశ్' హడావుడి మొదలు కాలేదు ఇద్దరం కలిసి ఒక వ్యాపారి అంగడికి వెళ్ళాము. ఈ మాటా, ఆ మాటలలో ఆయన అన్నారు—"హైదరాబాదుకి ఉన్న డబ్బులోనుంచే వారాలాంధ్ర తీసుకు వస్తున్నారు" అని.

1957 (నెల గుర్తు లేదు!

వనంబరు డిసెంబరు పాంతం)

అంతా. ఎల్లోరా రైలులో వెడుతున్నాము ఆదోనిలో దోశలు, లాల్చీ వేసుకున్నాయి నలో పరిచయం అయింది. ఎర్రోరాలు ఇయాలని గురించి మాట్లాడుకున్నాము. ఒకచోట ఆయన ఉర్దూ పత్రిక తీసి చదువుతున్నాడు. దానిని గురించి మాట పెరిగింది. "తెలుగు బాగా మాట్లాడతాము కాని చదవటం రాదండీ" అన్నారు ఆయన నవ్వుతూ. బొంబాయిలో, బాగాబట్టిరాదలో ఎందలో తెలుగువారి సంగతి ఇంతేనా, అందులో విశేషం ఏముందన్నాము. నిజమే, అని నవ్వుకున్నారు ఆయన...

1958 ఫిబ్రవరి చివరిరోజులు:

హైదరాబాదు

కొందరం కారులో హైదరాబాదుకి వెళ్ళాము. నగరంలోకి మధ్యాహ్నం ఉండగా ఒక గడ్డం ఆతను మోటారు సయికిలుమీద మాపముందు వెడుతున్నాడు. కొంతసేపు తరువాత అతన్ని దాటి వెళ్ళిపోయాము. మాగమ్యస్థానం అబిడ్స్ ప్రాంతంలో ఒకచోట. అక్కడ ఆగటంలోనే మోటారు సయికిల మనిషివచ్చి మాకారు చేరి పెట్టుకున్నాడు. "నన్నెలా దాటుతారు?" అని అడిగాడు. ఎందుకు దాట రాదు? "మేము పోలీసు వారిని, మీరు సుదరాసీలు. నన్ను దాటేఅంత సాహసమా?" అని ఎదురు ప్రశ్న వేశాడు. ఎంత వాదించినా "ఇది మదరాసు కాదు, నన్ను దాటేసాహసానికి మీరెవరు?" అని బుకాయించాడు. చివరికి విసిగిపోయి ఎవరిదారిన వారు పోదామని.

1966 (నెల గుర్తు లేదు!)

ఇద్దరం కలిసి ఒక కారులో బెజవాడ వెడుతున్నాము. దారిలో ఒకచోట (హైదరాబాదుకి దగ్గరే) కొత్తగా వేసిన తారురోడ్డు మీదకి వెళ్ళగానే బండికొచ్చి అంగుళాలు దిగి పోయింది. తమ కేం పట్టనట్టిలాగా ఉంది. బయటికి రాకుండా ఎలాగ? ఆ పక్కనే పని చేస్తున్నవారు పరిగెత్తుకు వచ్చి కారుని ఎత్తి భవతలకి తోసివేశారు. వేమెద్దరం దిగి వారికి ఏదో ఇవ్వబోయాము. వారి 'దారుకుడు' మమ్మల్ని దివాట్లు పెట్టి పంపించి వేశారు.

1969 జనవరి: పాలమూరు

భద్రాచలం వెడుతున్న మమ్మల్ని ఆపారు. 'తెలంగాణా ఉద్యమం' అన్నారెవో. బస్సు దబ్బాలు కూడుకుంటు గలగలలాడించారు. అర్థం కాలేదు. ఇంతలో ఒకతను వచ్చి "ఇదిగో ఇవి తీసుకోండి" అని ఒక కాగితం ఇచ్చాడు. "ఇవి ఏమిటి?" అని అడిగాను. "ఇవి ఏమిటి? ఇవి ఏమిటి? ఇవి ఏమిటి?" అని ఎదురు ప్రశ్న వేశాడు